# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 262 | వరంగల్ | శుక్రవారం, 17 జులై 2026 | పేజీలు : 02


## బాధిత పశుపోషక రైతులకు సీఎం సహాయ నిధి ఎక్స్‌గ్రేషియా

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ, పాలకుర్తి వాణి:** ప్రజావాణిలో అందిన ప్రతి అర్జీని సానుభూతితో పరిశీలించి, అర్హులైన బాధితులకు ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకోవడం ఈ ఉదాహరణ నిదర్శనం. ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తగిలి గేదెలు మృతి చెందిన ఇద్దరు పశుపోషక రైతులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) నుంచి మంజూరైన ఎక్స్‌గ్రేషియా చెక్కులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో అందజేశారు. దేవరుప్పుల గ్రామానికి చెందిన ఉప్పల అంజయ్య (తండ్రి: సోమయ్య)కు చెందిన బర్రె ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. అంజయ్య ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నారు. బాధిత రైతు పరిస్థితిని మానవతా దృక్పథంతో పరిశీలించిన జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థిక సహాయం మంజూరు చేయాలని ప్రభుత్వానికి సిఫారసు చేశారు. ఈ విషయమై ప్రభుత్వం స్పందించి రూ.1,00,000 ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయగా, ఆ చెక్కును కలెక్టర్ అంజయ్యకు అందజేశారు. చిన్నమడ్డూర్ గ్రామానికి చెందిన అనగాని రాజు (తండ్రి: సత్తయ్య)కు చెందిన బర్రె ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్ తగిలి విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. జీవనాధారాన్ని కోల్పోయిన రైతు ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు. రైతు పరిస్థితిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ మానవతా దృక్పథంతో సీఎం సహాయ నిధి కింద ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వానికి నివేదించారు. రూ.1,20,000 ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయగా, ఆ చెక్కును రాజుకు అందజేశారు.





## సేవే లక్ష్యంగా పనిచేస్తాం..

### అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని దర్దేపల్లి గ్రామంలోని ZPHS,MPPS పాఠశాలల్లో 100 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు,ప్లేట్ల పంపిణీ చేశారు. అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెండ్లి భాస్కర్ రెడ్డి జన్మదినం వేడుకలు నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ మాట్లాడుతూ పాఠశాల దశ నుండే విద్యార్థులు రోజువారీ పనులను నిర్దేశించుకోవాలని,డైరీ రాయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. సేవే లక్ష్యంగా ట్రస్టు పనిచేస్తుందని అన్నారు కార్యక్రమం ట్రస్ట్ సభ్యులను ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు Dr. K.వెంకటేశం,దేవగిరి సూర్యప్రకాష్ అభినందించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి ఒర్రె కుమారస్వామి,పాఠశాల ఉపాధ్యాయులు సోమ మల్లయ్య,బలుగుల ఉప్పలయ్య,రవీందర్,పోగు వెంకట్,నర్సయ్య,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## నిష్పక్షపాతంగా ప్రజలకు సేవ చేస్తా

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాంబాబు

**పాలకుర్తి వాణి, జనగామ :** ఆ దేవుడు నాకు ప్రజలకు సేవ చేసే అదృష్టం కల్పించాడు ఊపిరి ఉన్నంతవరకు ప్రజాసేవలో జీవితం గడుపుతారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు అన్నారు. జనగాం జిల్లా రఘునాథపల్లిలో ఆయన 57వ పుట్టినరోజు సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తొలినాళ్లలో కాంగ్రెస్ పార్టీ క్రియాశీల సభ్యునిగా, ఆ తర్వాత తెలుగుదేశం పార్టీలో జడ్పీటీసీగా ప్రస్థానం ప్రారంభించి, స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే మాజీ మంత్రి కడియం శ్రీహరి ఆశీస్సులతో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న తాను సాధ్యమైనంతవరకు శక్తి వంచన లేకుండా ప్రజా సంక్షేమానికి పాటుపడతానని అన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను గజమాల, పూలమాలలు,బొకేలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లీడ్స్ న్యూస్ డైరెక్టర్ కొలుపుల రవి, పాత్రికేయులు ఆకుల మహేష్, సుంకరి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాదె మహేందర్ రెడ్డి, కొమరవెల్లి దేవస్థానం డైరెక్టర్ గొరిగి రవి, రఘునాథపల్లి ఉపసర్పంచ్ దావరి యాకయ్య,పార్టీ ప్రతినిధులు కోళ్ల రవి, నామాల బుచ్చయ్య,పేర్న రవి,వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులు,పార్టీ ప్రతినిధులు హాజరయ్యారు.



## భూక్యతండాలో పదిమంది చిన్నారులకు జ్వరం

### ఉదయం నుంచి సాయంత్రం వరకు వైద్య శిబిరం


**పాలకుర్తి పాలకుర్తి వాణి :** జనగామ జిల్లా పాలకుర్తి మండలం వావిలాల గ్రామ పరిధిలోని భూక్యతండలో గురువారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామంలోని ప్రతి ఒక్కరికి వైద్య చికిత్సలు అందించి రక్త పరీక్షలు చేశారు. 10 మంది చిన్నారులకు జ్వరాలు, వాంతులు, కామెర్లు సోకినట్టు వైద్యులు తెలిపారు. తీవ్రంగా జ్వరం ఉన్న చిన్నారులకు ఏరియా వైద్యశాలకు పంపించామన్నారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉషా, ప్రత్యేక వైద్య అధికారి సిద్ధార్థ రెడ్డి, anm మ్మంగమ్మ పాల్గొన్నారు.

# కబ్జాదారులల్లో పేదల ప్రభుత్వ భూములు

- **ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజీ ల నిర్మాణం చేయాలి**
- **ప్రభుత్వ భూముల పరిరక్షణ సమితి**



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** నిరుపేదల కొరకు ప్రభుత్వం అందించిన భూములు కొంతమంది కబ్జా చేసుకున్నారని,ఆ భూములను స్వాధీనం చేసుకొని పాలకుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ జూనియర్ కళాశాల ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ భూముల పరిరక్షణ సమితి డిమాండ్ చేసింది. జనగాం జిల్లా పాలకుర్తి మండలంలో శ్రీ సోమేశ్వర ఫంక్షన్ హాల్లో అధ్యక్షుడు దుంపల సంపత్ అధ్యక్షతన కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తిలో పలు రెవెన్యూ సర్వేనెంబర్ లో ప్రభుత్వ కార్యాలయాలకు, కాలేజీ భవనాలకు, హాస్టల్ భవనాలకు కావలసిన ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గతంలో పేదలకు ఇచ్చిన భూములను కొంతమంది అక్రమ రికార్డులు ద్వారా తమఅధీనంలోకి తీసుకున్నారని అన్నారు. పాలకుర్తి జనగామ రోడ్డులో ఒక్క సర్వే నెంబర్ లో అక్రమ అమ్మకం అంటూ అప్పటి ప్రభుత్వం 5 ఎకరాల భూమి స్వాధీనం చేసుకొని కస్తూరిబా బాలికల వసతి గృహం నిర్మాణం చేపట్టారని గుర్తు చేశారు.హాస్టల్ ఎదురుగా ఉన్న మైదాకు కుంట FTL పరిది మించి మిగులుగా భూమి ఉందని అన్నారు. స్థానిక తహసిల్దార్ చొరవ తీసుకొని సర్వే చేసి ఆ భూమిని గుర్తుంచి అక్రమ పట్టాలు రద్దు చేసి ప్రభుత్వ కాలేజీల నిర్మాణానికి అసైండు చేయాలని కోరారు. ఈ మేరకు ఘనపూర్ RDO, జిల్లా కలెక్టర్ కి సమితి ప్రజల నుండి సంతకాల సేకరణ చేసి అధికారులకు అందిస్తామన్నారు. భవిష్యత్తులో భూమి లేని రైతుల హక్కుల కోసం పనిచేస్తూ, పాలకుర్తి అభివృద్ధి లో ముందు ఉంటామని అన్నారు.ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు రేగుల కృష్ణ, జంపాల రాజు, ప్రధాన కార్యదర్శి కమ్మగాని వెంకన్న, కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో కొనసాగాలి

**పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ను ఆహ్వానించిన మహేష్ కుమార్ గౌడ్**

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి రెండు సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పార్టీ దేవరుప్పుల మండల అధ్యక్ష పదవి నుండి గాక కాంగ్రెస్ పార్టీ నుండి పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ను సస్పెండ్ చేసిన విషయం అందరికీ తెలిసిందే.అయినా ఏ మాత్రం బెదరక,ఇతర పార్టీలో చేరక,ఇండిపిండెంట్ గా స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి తన సత్తా చాటి సర్పంచ్ గా గెలుపొందాడు.అందులో భాగంగానే గాంధీ భవన్ లో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డితో కలిసి పెద్ది కృష్ణమూర్తి గౌడ్ టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కలిశారు.ఈ సందర్భంగా పెద్ది కృష్ణమూర్తి గౌడ్ సస్పెన్షన్ ఎత్తివేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చి,తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్. పెద్ది కృష్ణమూర్తి మాట్లాడుతూ నన్ను నమ్ముకున్న కార్యకర్తలకు,నాపై నమ్మకం పెట్టి సర్పంచిగా గెలిపించిన గ్రామ ప్రజలకు,బడుగు బలహీన వర్గాల ప్రజలందరి అభిమానాన్ని పొంది ఎల్లకాలం ఇదే ప్రేమను నిలబెట్టుకుంటానని తెలిపారు.

# శ్రీ సోమేశ్వర ఆటో యూనియన్ ఎన్నిక



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగాం జిల్లా పాలకుర్తి శ్రీ సోమేశ్వర ఆటో యూనియన్ (పాలకుర్తి నుండి తిరుమలగిరి రూట్) నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షుడిగా తాళ్లపల్లి రాజు ,అధ్యక్షుడిగా మూడ కిషన్, ఉపాధ్యక్షుడిగా బన్నేపాక కిరణ్,ప్రధాన కార్యదర్శిగా ఏలూరి వేణు, కోశాధికారిగా పూదారి సుధాకర్,కార్యవర్గ సభ్యులు గా యముడాల రాకేష్, ఉల్లి రవి, దాసరి సతీష్, జోడు సంపత్, లకావత్ ప్రశాంత్ ఎన్నికయ్యారు.

# ప్రభంజన్ ఆశయాలు చిరస్మరణీయం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ప్రజా చైతన్యానికి చిరస్మరణీయ దీప్తి, ప్రముఖ సామాజిక బహుజన ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్ట్, విద్యావేత్త, మరియు సామాజిక శాస్త్రవేత్త అయిన ప్రొఫెసర్ ప్రభంజన్ కుమార్ యాదవ్ ప్రథమ వర్ధంతి జనగామ జిల్లా, పాలకుర్తి మండల కేంద్రం లోని రాజీవ్ చౌరస్తాలో, తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద 'అడుగు డిజిటల్ మీడియా' ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక స్మరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు, బహుజన నాయకులు, విద్యావంతులు పాల్గొని, ప్రభంజన్ కుమార్ యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సభలో పాల్గొన్న పలువురు వక్తలు మాట్లాడుతూ.. ప్రొఫెసర్ ప్రభంజన్ కుమార్ యాదవ్ విద్యార్థి దశ నుంచే వామ పక్ష, బహుజన సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై, సమాజంలోని బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేశారని కొనియాడారు. ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ (IIS) వంటి అత్యున్నత కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించినప్పటికీ, ప్రజా సేవ, సామాజిక న్యాయం కోసం ఆ పదవికి రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమంలో, బహుజన చైతన్య యాత్రలో కీలకంగా నిలిచారని గుర్తు చేసుకున్నారు. ఒక పక్క జర్నలిజం ప్రొఫెసర్‌గా ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దుతూనే, మరోపక్క సత్య శోధక విద్యాపీఠాన్ని స్థాపించి వెనుకబడిన వర్గాలకు బాసటగా నిలిచారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సోమనాథ కళాపీఠం అధ్యక్షులు డా. రాపోలు సత్యనారాయణ, ప్రజాసంఘాల నాయకులు గుమ్మడిరాజుల సాంబయ్య, పసునూరి నవీన్, సర్పంచులు పోశాల వెంకన్న గౌడ్, మహేందర్ నాయక్, కిరణ్, ఎఫ్ఎస్సిఎస్ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు, పాము శ్రీనివాస్, సంగి వెంకన్న యాదవ్,మాజీ వైస్ ఎంపిపి గూడ దామోదర్, కమ్మగాని వెంకన్న.చేరిపెల్లి అశోక్ మహర్షి, తోడేటి ఆంజనేయులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమానికి గూడూరు లెనిన్ సమన్వయం చేయగా, అడుగు డిజిటల్ మీడియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మార్గం సాయి సందేశ్ తేజ సభ అధ్యక్షత వహించారు.



# విద్యుత్ బకాయిల వసూళ్లకు ప్రత్యేక బృందాలు




**పాలకుర్తి వాణి, స్టేషన్ ఘనపూర్ :** స్టేషన్ ఘనపూర్ మునిసిపల్ పట్టణ కేంద్రంలో డిఈ బి.సారయ్య ఆదేశాలతో విద్యుత్ విజిలెన్స్ పోలీస్ ఆధ్వర్యంలో ఘనపూర్ ఏడిఈ పి.రణధీర్ రెడ్డి, టౌన్ ఏఈ పి.శంకర్ పర్యవేక్షణలో మమ్మరంగా తనిఖీలు నిర్వహించి విద్యుత్ బకాయిలను సిబ్బందివసూలు చేశారు. ఘనపూర్ సబ్ డివిజన్ పరిధిలోని ఆపరేషన్ అండ్ మెంటనెన్స్ సిబ్బంది విజిలెన్స్ పీసీలతో కలిసి పది బృందాలుగా ఏర్పడి పట్టణ పరిధిలోని మొండి బకాయిల వసూళ్లకు పూనుకోవడంతో అధికారులు నిర్దేశించిన లక్ష్యం మండలపరిధిలో 23లక్షలు కాగా గురువారం ఒక్కరోజు 5లక్షల రూపాయల వరకు బకాయిలు వసూలు చేయగలిగారు,శుక్రవారం కూడా విద్యుత్ బకాయిల వసూళ్ల పరంపర కొనసాగనుందని వినియోగదారులు సిబ్బంది తమవద్ద రాకముందే,స్వంతంగా బకాయిలను తక్షణమే చెల్లించాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్లు సాధనా రెడ్డి, హరిత,జేఏఓ జనార్ధన్,విజిలెన్స్ పిసీలు కిరణ్, వెంకటేశ్వర్లు,లైన్ ఇన్స్పెక్టర్ ఆనంద్,లైన్మెన్లు శ్రీధర్,సురేందర్ రెడ్డి,సదన్,యుగేందర్,అన్వర్ పాషా,నాగరాజు,రాము,కుమార్,సాంభరాజు ,అశోక్,వెంకటేష్,శ్రీను,సురేందర్,రాజిరెడ్డి, అన్మ్యాండ్ వర్కర్స్ అశోక్,రాజు,సురేష్,రాజేందర్,సాయి,ప్రణయ్,శ్రీను,అజయ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ఓటర్ జాబితా నమోదు లో సహకారం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** SIR ఓటర్ జాబితా కార్యక్రమంలో భాగంగా పాలకుర్తి గ్రామపంచాయతీలో (SIR) ఓటర్ల జాబితా కార్యక్రమం నమోదు లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సహకారం అందిస్తున్నారు.(BLO)లు (BLA)లు 1 లకు జీడి నరేందర్,.మామిండ్ల. యాకన్న,.పన్నీరు. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌లో పాల్గొన్న ఎర్రబెల్లి వినయ్ రావు



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పాలకుర్తి మండలం కేంద్రంలోని విస్నూర్ గ్రామంలో నిర్వహించిన SIR కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా నాయకులు ఎర్రబెల్లి వినయ్ రావు ప్రజలతో కలిసి SIR ఫారాలను నింపి అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఓటరి పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు అమూల్యమని, ఓటరు జాబితా పారదర్శకంగా ఉండాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాకిర్తి యాకయ్యతో,మాజీ వార్డు సభ్యులు ఆనంద్ పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341